ఘనంగా వరల్డ్ రేబిస్ డే

అక్షర దర్బార్ సంగెం : మండల స్థానిక వెటర్నరీ డాక్టర్ వల్లే రాజు కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రేబిస్ వ్యాధి వల్ల కలిగే పరిణామాలు అందుకు సంబంధించి ముందస్తు ప్రజలు జంతువుల పట్ల ప్రదానంగా కుక్కకాటు వల్ల రేబిస్ వ్యాధి ఎలా సంక్రామిస్తుంది మనకు తెలియకుండా మరియు రేబిస్ వ్యాధి లక్షనాలు ఎలా ఉంటాయనే అంశాల పట్ల విద్యార్థులకు చాలా వివరంగా తెలియచేసారు. మరియు మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలు జంతు సంరక్షణ పట్ల వాటి వల్ల మానవుని పరస్పర సంబంధం పట్ల అవగాహనా కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు గ్రంధపాలకులు రాజకుమార్, అధ్యాపకులు బుచ్చి రెడ్డి, కుమారస్వామి, యాక సాయిలు, నాగరాజు,అనిల్ కుమార్,రాఖీ, మాధవి, సుధీర్ కుమార్, అక్రమ్ అలీ,కార్తీక్, రమాదేవి, విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు..

పర్యటనలు ప్రపంచ శాంతికి దోహదం

బిట్స్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్

అక్షర దర్బార్,నర్సంపేట: క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడం వల్ల వివిధ ప్రాంతాల ప్రజల జీవిత విధానం, ఆచార వ్యవహారాలు తెలుసుకోవచ్చునని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేందర్ ప్రసాద్ అన్నారు. లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో శుక్రవారం నాడు ఎన్.సి.సి. పదవ బటాలియన్ సూచనల మేరకు సోషల్ సర్వీస్ కమ్యూనిటీ డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వీలైనన్ని ఎక్కువ ప్రదేశాలు తిరిగడం జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. ప్రకృతి దృశ్యాలను చూడడం వల్ల మనసుకు ఉల్లాసం, ప్రశాంతత కలుగుతుందని, వివిధ ప్రాంతాల ప్రజలను కలవడం వల్ల ప్రజల మధ్య ఒక సోదర భావం ఏర్పడి వసుధైక కుటుంబం నెలకొని ప్రపంచ శాంతి ఏర్పడుతుందన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యటనా దినోత్సవాన్ని ప్రపంచ పర్యటన – శాంతి అనే అంశాన్ని ప్రకటించడం గమనార్హం. పర్యటన చేయడం అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పర్యటన దినోత్సవం ప్రత్యేకతల్ని తెలిపే చార్టులను, ఆకట్టుకునే నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి థర్డ్ ఆఫీసర్ ఎం.డి. రియాజుద్దీన్, రాజేష్, రవీందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్

నివాళురల్పిస్తున్న ఎస్పీ

కానిస్టేబుల్ కు ఎస్పీ నివాళి..

కానిస్టేబుల్ విజేందర్ పార్థివదేహానికి నివాళులర్పించిన మానుకోట ఎస్పీ

అక్షర దర్బార్, తొర్రూరు: తొర్రూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న విజేందర్ గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ హుటాహుటిన మృతుడి స్వగ్రామం వరంగల్ జిల్లా చింత నెక్కొండకు చేరుకొని విజేందర్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...కానిస్టేబుల్ విజేందర్ అకాల మరణం పోలీస్ శాఖకు తీరనిలోటని అన్నారు. విజేందర్ కుటుంబానికి ఎల్లవేళలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

విద్య బలోపేతానికై కృషి చేస్తాం

మండల విద్యాధికారి గా గౌరిశెట్టి లక్ష్మణ్ బాబు బాధ్యతలు

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని ప్రాథమిక, ఉన్నత విద్యా బలోపేతానికి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తామని మండల నూతన విద్యాధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన గౌరిశెట్టి లక్ష్మణ్ బాబు తెలిపారు. మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో మండల వనరుల కేంద్రంలో మాట్లాడారు నాస్, ఎల్ ఈ పి, ఎల్ ఐ పి లాంటి కార్యక్రమాల విజయవంతానికి ఉపాధ్యాయులందరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల వివిధ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర రావు, నరసింగరావు, సుదర్శన్,తిరుపతి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ నాయక్, సదానందం,అరుణ్ కుమార్,తిరుపతి రెడ్డి,మహేందర్ ,మహేష్ ,రామన్న ,సుధాకర్ , వెంక టేశ ్వర్లు, మ హిపాల్ సంపత్,చంద్రశేఖర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు చేపడుతున్న ఎంఈవో

పరామర్శిస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

గీత కార్మికుడికి పరామర్శ..

అక్షర దర్బార్,దుగ్గొండి: ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి గాయపడిన గీతా కార్మికుడిని గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం పరామరించారు మండలంలోని వెంకటాపురంలోని గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుంచి పడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో శుక్రవారం వారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన రాజు గౌడ్ వివరాలను బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. గాయపడిన రాజు గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చులు,ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోగాకు కృష్ణమూర్తి గౌడ్,మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కరుణాకర్ గౌడ్,మాజీ అ ధ్యక్షులు పొగాకు వెంకటేశర్లు గౌడ్, చిట్టి సంఘం బొమ్మగాని సదానందం గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్,పొగాకు మొగిలి గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, పొగాకు సదయ్య గౌడ్, నర్సంపేట మండలం మోకుదెబ్బ కార్యదర్శి దుపటి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

రేపు లోక్ అదాలత్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలని మండల పారా లీగల్ వాలంటరీ చీర్లవంచ రజిత అన్నారు. సివిల్, క్రిమినల్, యాక్సిడెంట్, భార్యాభర్తల, ఎక్సైజ్ కేసులు లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందేని ఆమె తెలిపారు.

రేపాక అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం.

అక్షర దర్బార్,రేగొండ: మండలంలోని కొడవటంచ సెక్టార్ పరిధిలోని రేపాక గ్రామంలో పోషణ మాసం గ్రోత్ మేళా కార్యక్రమం అంగన్వాడీ టీచర్ సుమలత,రమ,శంకరమ్మ ఆధ్వర్యంలో జరిపారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లల బరువును కొలిచి,తీసుకోవాల్సిన ఆహారంపై తల్లిదండ్రులకు వివరించారు. బాలింతలు,గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల హెచ్ఎం రాజు,ఉపాధ్యాయులు భాస్కర్,ఆశా కార్యకర్తలు మరియు గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

స్వామి మెటల్ షాప్ ప్రారంభం..

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో చీకటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ మల్లికార్జున స్వామి మెటల్ మర్చంట్ నూతన షాపును శుక్రవారం నాడు సమ్మె గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు.సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చిన్న ముప్పారం పిఎసిఎస్ చైర్మన్ గుండె వెంకన్న, మాజీ ఎంపీటీసీ కదిర జగన్, ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ షాపును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిజీ II పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్, పరకాల : రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని జనని సీడ్స్ జోనల్ మేనేజర్ పిఎస్ .కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం రోజు పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఎండి. రహీం అనే రైతు చేనులో జననీ సీడ్స్ వారి సర్కార్ బిజీ II ప్రతి విత్తనాన్ని రైతు క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ యొక్క ప్రదర్శనకు వివిధ గ్రామాల నుంచి సుమారు 450 మంది రైతులకు పైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వాస శంకర్ రావు ,కంపెనీ ఏరియా మేనేజర్ గొడిశాల రంజిత్ కుమార్, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న అధికారులు